
విలేకరుల సమావేశంలో అఖిలపక్ష నాయకులు

రూ. 50 కోట్ల విలువైన ప్రభుత్వ భూమికి ఎసరు

బీరంగూడ ఆలయ భూముల స్వాహాకు స్కెచ్

బీరంగూడ అఖిలపక్ష నాయకుల ఆరోపణలు

అమీన్‌పూర్, జూన్ 11 (ఆంధ్రజ్యోతి): బీరంగూడ పరిధిలోని భ్రమరాంబా మల్లిఖార్జునస్వామి ఆలయం చుట్టూ ఉన్న రూ. 50 కో విలువైన ప్రభుత్వ భూములు స్వాహా చేయడానికి కొందరు ప్రయత్నిస్తున్నారని బీరంగూడకు చెందిన పలు పార్టీల నాయకులు ఆరోపిస్తున్నారు. పట్టణంలో బుధవారం నాయకులు నందారం నర్సింహ గౌడ్, ఎడ్ల రమేష్, ఆదెల్లి రవీందర్, కోకలశ్రీనివాస్, సత్య నారాయణ తదితరులు, పలు కాలనీల సంక్షేమ సంఘాల నాయకులు విలేకరులతో మాట్లాడారు. సర్వే నంబర్లు 993, 966, 967, 969, 994, 997లో పెద్ద ఎత్తున ఆక్రమణలు జరుగుతున్నాయని ఆరోపించారు. గ్రామ నక్షా ఆధారంగా కబ్జాలను నియంత్రించేందుకు చర్యలు తీసుకోవాలని పలుమార్లు ఫిర్యాదు చేసినా రెవెన్యూ, మున్సిపల్ సిబ్బంది స్పందించడం లేదని ఆరోపించారు. గతంలో కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినా ఫలితం లేదని విమర్శించారు. కబ్జాలపై హైడ్రా కమిషనర్‌ను కలిసి వివరిస్తామన్నారు. కబ్జాలను నియంత్రించేందుకు అఖిలపక్షం ఆధ్వర్యంలో ప్రజలతో కలిసి ఉద్యమిస్తామన్నారు. హైకోర్టులో ప్రజాప్రయోజనాల వ్యాజ్యం వేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు.


టీపీసీసీ ఉపాధ్యక్షుడిగా నియమితులైన బల్మూరి వెంకట్‌ను సన్మానిస్తున్న టీజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి

ఎంఏ ఫహీమ్, బల్మూరి వెంకట్‌లను

సన్మానించిన నిర్మలాజగ్గారెడ్డి

సంగారెడ్డి టౌన్, జూన్ 11 (ఆంధ్రజ్యోతి) : తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ కమిటీలో ఉపాధ్యక్షులుగా నియమితులైన ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ ఎంఏ ఫహీమ్, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్‌ను టీజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి సన్మానించారు. హైదరాబాద్‌లోని టీజీఐఐసీ ప్రధాన కార్యాలయంలో ఆమె బుధవారం ఫహీమ్, వెంకట్‌లకు శాలువాలు కప్పి సత్కరించారు. ఈ సందర్భంగా నిర్మలాజగ్గారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడం కోసం ప్రతీ ఒక్కరు సమష్టిగా పనిచేయాలన్నారు. రాబోయే రోజుల్లో రాహుల్‌గాంధీని దేశ ప్రధానమంత్రిగా చేయాలన్న సంకల్పంతో ప్రతీ కార్యకర్త కంకణబద్దులు కావాలన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమం, అభివృద్ధి పనులు ప్రజల్లోకి తీసుకేళ్లేందుకు పార్టీశ్రేణులు కృషిచేయాలని తెలిపారు. యువకులైన ఎంఏ ఫహీమ్, బల్మూరి వెంకట్‌లకు రాష్ట్ర పార్టీలో ఉపాధ్యక్షులుగా నియమించినందుకు పార్టీ అధినేతలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు.


టీపీసీసీ ఉపాధ్యక్షుడుగా నియమితులైన ఎంఏ ఫహీమ్‌కు శాలువా కప్పి సన్మానిస్తున్న టీజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మలాజగ్గారెడ్డి

అంగన్‌వాడీ కేంద్రాల్లో

ఎగ్ బిర్యానీ

సంపూర్ణ ఆరోగ్యమే ప్రభుత్వ ధ్యేయం

మెదక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్‌పర్సన్ సుహాసినిరెడ్డి

7



మంజీరా ఒడ్డున

అక్రమాల జాతర

ఏడుపాయల క్షేత్రంలో యథేచ్ఛగా నిబంధనల ఉల్లంఘన

బఫర్ జోన్‌లో వాణిజ్య నిర్మాణాలు, అడ్డగోలుగా అనుమతులు

అధికారుల అలసత్వం, పర్యావరణానికి ముప్పు



ఏడుపాయల వనదుర్గామాత క్షేత్రంలో నిబంధనల ఉల్లంఘన యథేచ్ఛగా కొనసాగుతోంది. చిట్టడవిలో వెలసిన దుర్గమ్మ గుడి చుట్టూ నగరాన్ని తలపించేలా భవంతులు వెలుస్తున్నాయి. మంజీరా నది బఫర్‌జోన్‌లో విచ్చల విడిగా వాణిజ్య నిర్మాణాలు జరుగుతున్నాయి. అధికారులే స్వయంగా ధ్రువీకరించిన బఫర్ జోన్‌ను అతిక్రమించి అడ్డగోలుగా నిర్మాణాలకు అనుమతులు ఇస్తున్నారు. ఎకరాల్లో వ్యవసాయ భూములను కొనుగోలు చేసి, గుంటల్లో రిజిస్ట్రేషన్లు చేయిస్తున్నారు. అధికారుల సాయంతో నాలా మార్పిడి చేసి ఫంక్షన్‌హాల్‌లు, సత్రాలు నిర్మిస్తున్నారు.

పాపన్నపేట, జూన్ 11 (ఆంధ్రజ్యోతి): ఏడుపాయల దేవస్థానం వద్ద నాగసానిపల్లి గ్రామ పరిధిలో మంజీరానది పాయల ఒడ్డున 144 సర్వే నంబర్‌లో సాగు భూమిని ఎకరాల్లో కొని కుట్రపూరితంగా గుంటలుగా మార్చి విక్రయించారు. కొనుగోలు చేసిన సదరు వ్యక్తులు మంజీరా నది పక్కన ఉన్న విలువైన వ్యవసాయ భూమితో పాటు బఫర్ జోన్ పరిధిలోకి వచ్చే భూమిని సైతం వ్యవసాయేతర భూమిగా మార్చుకున్నారు. రెవెన్యూ శాఖ అండదండలతో నాలా సర్టిఫికెట్లు పొందారు. అంతేకాకుండా, గ్రామ పంచాయతీ అధికారుల సహకారంతో ఇంటి నిర్మాణాల పేరుతో అడ్డగోలుగా వాణిజ్య నిర్మాణాలు చేపట్టారు. నీటిపారుదల శాఖ, రెవెన్యూ, పంచాయతీ సెక్రెటరీతో పాటు పలువురు అధికారులు ఈ సర్వే నంబర్‌లో ఉన్న భూమి బఫర్ జోన్ పరిధిలోకి వస్తుందని తేల్చి చెప్పారు. ఈ తతంగం జరిగి నెలరోజులు దాటినా అక్రమ కట్టడాలపై చర్యలు తీసుకోవడం లేదు.

నోటీసులతో సరి

జిల్లాలో ఎక్కడైనా సామాన్యుడు ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించినా లేదా అనుమతిలేని నిర్మాణాలు చేపట్టినా ఆగమేఘాల మీద చర్యలు తీసుకునే అధికారులు.. ఏడుపాయల బఫర్ జోన్లో యథేచ్ఛగా అక్రమ నిర్మాణాలు చేపట్టి అటు ప్రభుత్వ ఆదాయానికి, ఇటు పర్యావరణానికి నష్టం కలిగిస్తున్న

మిగతా 8వ పేజీలో

'16 నెలలుగా గ్రామ పంచాయతీలకు నిధులు రావడం లేదు. ఇప్పటికే అప్పులు తెచ్చి పెడుతున్నాం. చెత్త తీయకుంటే ప్రజలు ఊరుకోరు. చెత్తను సేకరించే ట్రాక్టర్లలో డీజిల్ పోయిద్దామంటే డబ్బులు ఉండవు. పైపులు లీకైనా, స్ట్రీట్ లైటు ఎగిరిపోయినా, బ్లీచింగ్ పౌడర్ అయిపోయినా ఖర్చు పెట్టడానికి చేతిలో రూపాయి బిళ్ల ఉండట్లేదు. ఈ బాధలన్నీ అధికారులకు చెబితే మా చేతుల్లో ఏముందని అంటున్నారు. ఇక ఆర్థిక భారాన్ని మోయలేం' అంటూ పంచాయతీ కార్యదర్శులు కీలక నిర్ణయం తీసుకున్నారు. ట్రాక్టర్ల తాళం చెవులను మండల అధికారులకు సరెండర్ చేసి చేతులు దులుపుకుంటున్నారు.


చేగుంటలో ఎంపీడీవోకు పంచాయతీ ట్రాక్టర్ల తాళాలు అప్పగిస్తున్న కార్యదర్శులు

ట్రాక్టర్లను నడపలేం

చేతులెత్తేసిన గ్రామ పంచాయతీ కార్యదర్శులు

ప్రభుత్వం పైసలివ్వదు.. పంచాయతీలకు ఆదాయం లేదు

16 నెలలుగా జీపీలకు విడుదల కాని నిధులు

ఇన్నాళ్లు సొంత డబ్బులు ఖర్చు చేసిన సెక్రెటరీలు

ఇక తమ వల్ల కాదని అధికారులకు ట్రాక్టర్ తాళాలు

పైసలు లేకుంటే ఏ పనులు చేయలేమని కార్యదర్శుల వెల్లడి

క్షేత్రస్థాయి పరిస్థితిపై ముందే హెచ్చరించిన 'ఆంధ్రజ్యోతి'


హత్నూర మండలం కొడిపాకలో వృథాగా ఉన్న పంచాయతీ ట్రాక్టర్

ఆంధ్రజ్యోతి ప్రతినిధి, సంగారెడ్డి, జూన్ 11 : సిద్దిపేట, సంగారెడ్డి, మెదక్ జిల్లాల్లోని మెజారిటీ గ్రామాలకు చెందిన కార్యదర్శులు వినూత్నంగా వ్యవహరించారు. ఇక నుంచి గ్రామాల్లో ఆర్థిక సంబంధిత పనులను తాము చేయలేమని కరాఖండిగా తేల్చి చెబుతూ ఎంపీడీవోలు, ఎంపీవోలకు వినతిపత్రాలు సమర్పించారు. ఇందుకు కార్యదర్శుల రాష్ట్ర జేఏసీ సైతం మద్దతు తెలపడంతో అన్ని మండలాల్లో ఇదే విషయం హాట్‌టాపిక్‌గా మారింది.

విలేజ్ గ్రూపుల్లో మెసేజ్‌లు

ట్రాక్టర్ల తాళం చెవులను అధికారులకు అప్పగించిన అనంతరం ఆయా పంచాయతీల కార్యదర్శులు తమ గ్రామ వాట్సాప్ గ్రూపుల్లో ఈ విషయాన్ని ధ్రువీకరించారు. ఆర్థిక భారం ఉన్నందున ఇకపై చెత్త సేకరించడం తమతో కాదని మెసేజ్‌ల రూపంలో పెడుతున్నారు. తమ బాధను అర్థం చేసుకోవాలని, ఇప్పటికే గ్రామాల కోసం తమ వేతనాలను కూడా త్యాగం చేశామని, అప్పులు తెచ్చి ఖర్చు పెట్టామని ఆవేదన వెల్లగక్కుతున్నారు. చేసిన అప్పులను తీర్చే పరిస్థితి కూడా లేదని వాపోతున్నారు. గ్రామాలను శుభ్రం చేస్తున్న సిబ్బందికి కూడా వేతనాలు చెల్లించే పరిస్థితి లేదని పేర్కొంటున్నారు. మళ్లీ ప్రభుత్వం నుంచి నిధులు విడుదలయ్యే దాకా చెత్త సేకరించడం, ఆర్థిక పనులు చేపట్టడానికి దూరంగా ఉంటామని, తమకు సహకరించాలని

గ్రామ పంచాయతీల వివరాలు

జిల్లా	గ్రామాలు
సంగారెడ్డి	633
సిద్దిపేట	508
మెదక్	492

మిగతా 7వ పేజీలో


కంది మండలం మక్త అల్లూరులో..

ఏరువాక సాగారో..

ఏరువాక పౌర్ణమిని మెదక్, సంగారెడ్డి జిల్లాల్లో బుధవారం ఘనంగా జరుపుకున్నారు. ఎద్దులను అలంకరించి.. పోలెలు, పులుగం, అట్లు నైవేద్యంగా సమర్పించారు. రంగురంగుల కాగితాలతో తీర్చిదిద్దిన ఎడ్లబండ్లను గ్రామాల్లో ఆలయాల చుట్టూ ప్రదక్షిణ చేయించారు. అనంతరం వ్యవసాయ పనులను ప్రారంభించారు.

-సంగారెడ్డి రూరల్/నారాయణఖేడ్/నాగల్‌గిద్ద/రేగోడు/పెద్దశంకరంపేట/టేక్మాల్/అల్లాదుర్గం, (ఆంధ్రజ్యోతి)


మక్త అల్లూరులో కళాకారులు..


కోల్లాపూర్‌లో బండ్లు



మూడో శనివారం

బ్యాగ్‌లెస్ డే

రోజూ ఐదు నిమిషాలు యోగా, ధ్యానం

30 నిమిషాలు పుస్తక పఠనం

నేటి నుంచి బడులు ప్రారంభం 7

నాణ్యమైన విద్యకు పకడ్బందీ ప్రణాళిక

చదువులమ్మ ఒడి.. బడి

నేటి నుంచి పున:ప్రారంభం

తొలి రోజే పుస్తకాలు యూనిఫాం

నాణ్యమైన మధ్యాహ్న భోజనమూ..

మెదక్, జూన్ 11 (ఆంధ్రజ్యోతి) : వేసవి సెలవు అనంతరం నేటి నుంచి జిల్లావ్యాప్తంగా బడులు పునఃప్రారంభం అవుతున్నాయి. వేసవి సెలవులను ఎంజాయ్ చేసిన విద్యార్థులు ఇక తమ సరదాలకు ఫుల్‌స్టాప్ పలికి స్కూళ్లకు బయలుదేరనున్నారు. అధికారులు, ఉపాధ్యాయులు పాఠశాలలు, తరగతి గదులను శుభ్రం చేయించి సిద్ధం చేయించారు.

యూనిఫాం, పుస్తకాల పంపిణీ

విద్యాసంవత్సరం ప్రారంభమైన తొలిరోజే విద్యార్థులకు కొత్త యూనిఫాం పంపిణీ చేసేందుకు జిల్లా విద్యాశాఖ సన్నాహాలు చేసింది. మెదక్ జిల్లాలో వ్యాప్తంగా 955 ప్రభుత్వ పాఠశాలల్లో 84,387 మంది విద్యార్థులు చదువుతున్నారు. ఇందులో గురుకులాలు, సొసైటీ స్కూళ్లను మినహాయించి, 75,716 మంది విద్యార్థులకు తొలి దశలో 68,800 జతల యూనిఫాం పంపిణీ చేస్తున్నట్లు విద్యాశాఖ సిబ్బంది తెలిపారు. మిగతా దుస్తులు కూడా త్వరలోనే అందజేస్తామని పేర్కొన్నారు. అదే విధంగా 4,29,076 పాఠ్యపుస్తకాలు అవసరముండగా, తొలిరోజు 3,92,573 పుస్తకాలను అందించడానికి ఏర్పాట్లు చేశారు. 4,13,556 నోటుబుక్కులు కూడా ఉచితంగా అందిస్తున్నారు. సంగారెడ్డి జిల్లాలో 1,264 ప్రభుత్వ పాఠశాలల్లో 1,09,319 మంది విద్యార్థులు చదువుతున్నారు. వీరందరికీ ఒక్కో జత చొప్పున యూనిఫాం, 7,02,990 పాఠ్య పుస్తకాలు అందజేయనున్నారు. ప్రభుత్వం సిద్ధం చేసిన మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనాలను అందించడానికి ఇప్పటికే మధ్యాహ్న భోజన నిర్వాహకులకు శిక్షణ పూర్తి చేశారు.

బడిబాట.. బంగారుబాట : కలెక్టర్

ప్రభుత్వ పాఠశాలల్లో అడ్మిషన్లు పెంచడానికి బుధవారం మెదక్‌లో నిర్వహించిన

మిగతా 8వ పేజీలో



మెదక్‌లో నిర్వహించిన బడిబాట 10-కే రిలే వాక్‌లో కలెక్టర్ రాహుల్‌రాజ్, అధికారులు

ఖేడ్ నుంచి అరుణాచలానికి ప్రత్యేక బస్సు

నారాయణఖేడ్, జూన్ 11 (ఆంధ్రజ్యోతి): నారాయణఖేడ్ నుంచి అరుణాచలానికి ప్రత్యేక బస్సు నడుపుతున్నట్లు ఆర్టీసీ డీఎం మల్లేశయ్య బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఖేడ్ నుంచి ఈ నెల 15న బస్సు బయలుదేరుతుందన్నారు. 16న మధ్యాహ్నం కాణిపాకం, గోల్డెన్ టెంపుల్ దర్శనం అనంతరం 17న తెల్లవారుజామున అరుణాచలానికి బస్సు చేరుకుంటుందని పేర్కొన్నారు. అక్కడ గిరి ప్రదక్షిణ అనంతరం బయలుదేరి 18న జోగులాంబ అమ్మవారి శక్తిపీఠాన్ని దర్శించుకున్న అనంతరం, అదే రోజు రాత్రి నారాయణఖేడ్‌కు చేరుకుంటుందన్నారు. ఒక్కొక్కరికి రూ.4,500 చార్జీ వసూలు చేయనున్నట్లు తెలిపారు. టికెట్లను బుక్ చేసుకోవడానికి 9959223170, 9441071134, 9063417294 నంబర్లలో సంప్రదించాలని సూచించారు.

ఈ నెల 14న మెగా లోక్‌అదాలత్

నారాయణఖేడ్, జూన్ 11 (ఆంధ్రజ్యోతి): నారాయణఖేడ్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఆవరణలో ఈ నెల 14న జాతీయ లోక్‌అదాలత్‌ను నిర్వహించనున్నట్లు ఎస్‌ఐ విద్యాచరణ్‌రెడ్డి బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. లోక్‌అదాలత్‌లో పరిష్కరించకోదగిన కేసులు, ట్రాఫిక్ చాలన్లు, సివిల్, క్రిమినల్ కేసులను పరస్పర అంగీకారంతో పరిష్కరించుకోవచ్చని తెలిపారు. కక్షిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

విద్యార్థులకు వరం..

పాలిటెక్నిక్

చంద్లాపూర్ కళాశాలలో వెటర్నరీ డిప్లొమాలో సీట్ల భర్తీ 7

అనారోగ్యానికి గురై.. మద్యానికి బానిసై

● నిజాంపేటలో వ్యక్తి ఆత్మహత్య



శ్రీను(ఫైల్)

నిజాంపేట, జూన్ 11 (ఆంధ్రజ్యోతి) : అనారోగ్య కారణాల వల్ల మద్యానికి బానిసైన వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. నిజాంపేట మండల కేంద్రానికి చెందిన కానుగంటి శ్రీను(48) మండల మిషన్ భగీరథ హెల్పర్‌గా పనిచేస్తున్నాడు. కొన్నేళ్లుగా ఫిడ్స్‌తో బాధపడుతుండేవాడు. ఆ బాధ భరించలేక మద్యానికి బానిసయ్యాడు. ఫిడ్స్ వ్యాధితో పాటు అనారోగ్య సమస్యలతో మనస్తాపానికి గురైన శ్రీను జీవితంపై విరక్తి చెంది బుధవారం ఉదయం తన ఇంట్లో ఎవరూ లేని సమయంలో దూలానికి ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుడి భార్య లలిత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రాజేష్ తెలిపారు.

కాంట్రాక్టర్ దౌర్జన్యం

● సమాచారం లేకుండా మట్టి రోడ్డు వేసిన వైనం

● అడ్డుకున్న రైతులు

మనోహరాబాద్, జూన్ 11 (ఆంధ్రజ్యోతి) : రైతులకు సమాచారం లేకుండా పొలాల గుండా కాంట్రాక్టర్ మట్టి రోడ్డు పోయడంతో.. ఆయా పనులను రైతులు అడ్డుకున్నారు. మనోహరాబాద్, తూప్రాన్ మండల పరిధిలోని ఘనపూర్, దర్మారాజ్‌పల్లి, కోనాయపల్లి శివారులో గల ప్రభుత్వ భూములను ప్రభుత్వం తీసుకుని పరిశ్రమలకు కేటాయించింది. అయితే దారి కోసం ఘనపూర్ నుంచి కోనాయపల్లి శివారు వరకు సుమారు 24 ఫీట్ల వెడల్పులతో రోడ్డు మంజూరైందని పీఆర్ఏఈ మధుసూదన్ తెలిపారు. సదరు కాంట్రాక్టర్ రైతులకు సమాచారం ఇవ్వకుండా పొలాలకు వెళ్లే దారిలో మట్టిపోశాడు. ఈ పనులను రైతులు అడ్డుకున్నారు. ఇదిలా ఉండగా ఉమ్మడి మండల పంచాయతీ పీఆర్ఏఈ మధుసూదన్‌ను ఈ విషయమై వివరణ కోరగా.. తమకు తెలియకుండానే పనులు చేపట్టారని తెలిపారు. అధికారులు స్పందించి న్యాయం చేయాలని రైతులు కోరారు.

కుల ధ్రువీకరణ పత్రాలు అందేలా చూడాలి

● అదనపు కలెక్టర్ చంద్రశేఖర్‌కు మన్నె కులస్థుల వినతి



సంగారెడ్డిలో అదనపు కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న మన్నె కుల సంఘం నాయకులు

సంగారెడ్డి రూరల్, జూన్ 11 (ఆంధ్రజ్యోతి) : కుల ధ్రువీకరణ పత్రాలు త్వరగా అందేలా చూడాలని మన్నె కులస్తులు కోరారు. బుధవారం ఈ విషయమై అదనపు కలెక్టర్ చంద్రశేఖర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షుడు నారాయణ మాట్లాడుతూ వర్గీకరణ జరగక ముందు మన్నె కులస్థులు కొందరు మన్నె కుల ధ్రువీకరణ పత్రాలు తీసుకోలేకపోయారని అన్నారు. మన్నె కుల సర్టిఫికేట్లు త్వరగా ఇచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. వినతిపత్రం అందజేసిన వారిలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బుదయ్య, ప్రధాన కార్యదర్శి వెంకట్, సంయుక్త కార్యదర్శి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు మల్లేశం, శివకుమార్, సహాయ కార్యదర్శి రంగయ్య, భీమ్‌రావు తదితరులు ఉన్నారు.

ఇంటర్‌లో నమోదు శాతాన్ని పెంచాలని అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ అధికారులను ఆదేశించారు. సంగారెడ్డి కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో ఇంటర్ బోర్డు అధికారులతో బుధవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పదో తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థుల సమాచారాన్ని డీఐఈవో అధికారులు, జూనియర్ కళాశాలల ప్రిన్సిపాళ్లకు చేరవేయాలని సూచించారు. కళాశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. అక్షయపాత్ర ఫౌండేషన్ నుంచి ఎండీఎం పథకం కచ్చితంగా నమోదును మెరుగు పరుస్తుందని వారు చెప్పారు. ఈ సమావేశంలో జిల్లా ఇంటర్ విద్యాధికారి గోవిందరామ్, వివిధ కళాశాలల ప్రిన్సిపాల్స్ తదితరులు పాల్గొన్నారు.

అక్రమంగా మట్టి తరలింపు

● అడ్డుకోబోయిన ఇరిగేషన్ సిబ్బందిపై దాడికి యత్నం
● ఫిర్యాదు చేస్తే పట్టించుకోని పోలీసులు
● ఆలస్యంగా వెలుగులోకి ఘటన

నర్సాపూర్, జూన్ 11 (ఆంధ్రజ్యోతి) : నర్సాపూర్ మండలం తుజాల్‌పూర్ పరిధిలోని చెరువు నుంచి శివ్వంపేట మండలం కొత్తపేట సమీపంలోని ఇటుక బట్టీలకు మట్టిని అక్రమంగా తరలిస్తుండగా అడ్డుకున్న ఇరిగేషన్ సిబ్బందిపై దాడికి యత్నించారు. ఈ సంఘటన నాలుగురోజుల క్రితం జరగ్గా.. ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. నర్సాపూర్ నీటిపారుదల సబ్ డివిజన్ కార్యాలయంలో పనిచేసే యాదగిరి, నర్సింలు, సత్యనారాయణ, శ్రీనివాస్ కలిసి అధికారులు ఆదేశాల మేరకు తుజాల్‌పూర్ నుంచి శివ్వంపేట మండలం కొత్తపేట సమీపంలోని ఇటుక బట్టీలకు మట్టి తరలిస్తున్నట్లు వచ్చిన ఫిర్యాదు మేరకు వెళ్లారు. అయితే తుజాల్‌పూర్ నుంచి ట్రాక్టర్‌లో మట్టిని ఇటుకబట్టీలకు తరలిస్తున్న వాహనాలను అడ్డుకోబోయారు. దీంతో సదరు వ్యాపారులు సిబ్బంది ఐడెంటీ కార్డులు, సెల్‌ఫోన్లు లాక్కొని చంపేస్తామంటూ బెదిరించి, దాడికి యత్నించారు. భయంతో అక్కడి నుంచి బయటకు వచ్చిన సిబ్బంది మరుసటి రోజు నర్సాపూర్ పోలీసులను ఆశ్రయించారు. వారు శివ్వంపేట పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని చెప్పడంతో పాటు, తాము ప్రభుత్వ సిబ్బంది అని చూడకుండా ఎస్ఐ ఇష్టానుసారంగా మాట్లాడి ఫిర్యాదు తీసుకోలేదని ఇరిగేషన్ సిబ్బంది బుధవారం నర్సాపూర్ ఐబీ కార్యాలయం వద్ద విలేకరులతో వాపోయారు. ఈ విషయమై ఏఈ మణిభూషన్‌ను సంప్రదించగా... తాను సెలవులో ఉండటం వల్ల వచ్చిన ఫిర్యాదు మేరకు గ్రామానికి వెళ్లి చూడాలని సిబ్బందికి సూచించామని, ఆ మేరకు వారు వెళ్తే దాడికి యత్నించారని తెలిపారు. తాను బుధవారం కార్యాలయానికి రాగా విషయం చెప్పారని, తమ సిబ్బంది ఫిర్యాదు చేయడానికి వెళ్తే పోలీసులు కూడా ఈ విషయం పట్టించుకోకపోవడం విచారకరమన్నారు.

కిష్టారెడ్డిపేటలో అక్రమ అంతస్తులపై కొరడా

● కాంప్రెషర్లతో స్లాబ్‌లను తొలగించిన సిబ్బంది

అమీన్‌పూర్, జూన్ 11 (ఆంధ్రజ్యోతి) : అమీన్‌పూర్ మున్సిపాలిటీ పరిధిలోని కిష్టారెడ్డిపేటలో అక్రమ అంతస్తులు వేసిన భవనాలపై మున్సిపల్ సిబ్బంది, టౌన్‌ప్లానింగ్ విభాగం చర్యలకు ఉపక్రమించింది. జీ ప్లస్-2 అనుమతులు తీసుకుని ఆపైన అంతస్తులు వేస్తున్న వారికి ఇటీవలే నోటీసులు జారీచేశారు. మున్సిపల్ అధికారుల ఆదేశాలను ధిక్కరిస్తూ అంస్తులు వేసిన వాటిని గుర్తించి బుధవారం సిబ్బంది కూల్చివేతలు ప్రారంభించారు. మొత్తం మూడు భవనాలకు నోటీసులు జారీచేసి కాంప్రెషర్లతో స్లాబ్‌లను కూల్చివేశారు. కూల్చివేతలను అమీన్‌పూర్ మున్సిపాలిటీ టౌన్‌ప్లానింగ్ అధికారి పవన్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్రమ అంతస్తులను ఉపేక్షించేంది లేదన్నారు. శివారు పంచాయతీలు మున్సిపాలిటీలో విలీనం జరిగిన తరువాత అక్రమ భవనాలపై స్పష్టమైన ఉత్తర్వులు జారీ చేశామన్నారు. అక్రమ అంతస్తులు వేసిన అపార్ట్‌మెంట్లలో రిజిస్ట్రేషన్లు సైతం జరగవని కొనుగోలకు స్పష్టం చేస్తున్నామన్నారు. మున్సిపల్ అనుమతులు లేకుండా నిర్మించిన ఫ్లాట్లకు బ్యాంకులు రుణాలు సైతం జారీ చేయకూడదని సూచిస్తున్నామని తెలిపారు.

అప్పులబాధతో వ్యక్తి ఆత్మహత్య

దుబ్బాక, జూన్ 11 (ఆంధ్రజ్యోతి) : అప్పులబాధతో వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ సంఘటన దుబ్బాక మండలం హబ్షీపూర్ గ్రామ శివారులో మంగళవారం రాత్రి జరిగింది. దుబ్బాక మున్సిపల్ ధర్మాజీపేట గ్రామానికి చెందిన దివిటి నల్గొండ(38) కిడ్నీ వ్యాధితో బాధపడుతున్నాడు. వ్యాధిని నయం చేయించుకునేందుకు వైద్య ఖర్చులతో పాటు ఇళ్లు గడిచేందుకు లక్షల్లో అప్పులు చేశాడు. అవి తీర్చే మార్గం లేక మంగళవారం ఇంటి నుంచి వెళ్లిపోయిన నల్గొండ హబ్షీపూర్ శివారులోని విద్యుత్ కేంద్రం సమీపంలో చెట్టుకు ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుడికి భార్య ఇద్దరు కూతుళ్లు ఉన్నారు.

సికింద్రాబాద్‌లో మహిళ అదృశ్యం



లలిత(ఫైల్)

అడ్డగుట్ట, జూన్ 11 (ఆంధ్రజ్యోతి) : చెన్నై నుంచి సికింద్రాబాద్‌కు వచ్చిన ఓ మహిళ అదృశ్యమైంది. ఈ సంఘటన గోపాలపురం పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్సై వేణుగోపాల్ తెలిపిన వివరాల ప్రకారం.. మెదక్ ప్రాంతానికి చెందిన అత్తమామలు విశ్వనాథం, లక్ష్మితో లలిత ముగ్గురు కలిసి బుధవారం సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో చెన్నై రైలులో దిగారు. సికింద్రాబాద్ నుంచి మెదక్ వెళ్లడానికి ముగ్గురు కలిసి నడుచుకుంటూ రేతిఫైల్ బస్టాండు వైపు వెళ్తున్నారు. ముగ్గురు నడుచుకుంటూ వెళ్తుండగా.. రేతిఫైల్ బస్టాండులో అత్తమామ ముందు వెళ్లిపోయారు. కోడలు లలిత వెనుక వస్తుందని అనుకుని పొరపాటుపడ్డారు. తీరా వెనుక చూస్తే లలిత కనిపించకపోవడంతో మామ తన కొడుకు నగేష్‌కు ఫోన్‌చేసి సమాచారం ఇచ్చాడు. వెంటనే సికింద్రాబాద్‌లో లలిత కోసం గాలించినా ఫలితం లేకపోవడంతో అత్తమామతో పాటు భర్త కలిసి గోపాలపురం పోలీసులకు ఫిర్యాదు చేశారు. మిస్సింగ్ కేసు కింద నమోదు చేసుకున్న పోలీసులు సీసీ ఫుటేజీలను పరిశీలిస్తున్నారు లలితకు మతిస్థిమితం లేదని పోలీసులు భావిస్తున్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి



పరమేశ్వర్(ఫైల్)

నంగునూరు, జూన్ 11 (ఆంధ్రజ్యోతి) : చికిత్స పొందుతూ యువకుడు మృతి చెందిన సంఘటన నంగునూరు మండలం ఖైసంపల్లి గ్రామంలో గురువారం చోటుచేసుకుంది. రాజగోపాలపేట పోలీస్‌స్టేషన్ ఎస్ఐ మహమ్మద్ అసిఫ్ వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన ఖాతా పరమేశ్వర్(26)కు చిన్నతనంలోనే తల్లిదండ్రులు చనిపోయారు. చెల్లితో పాటు పరమేశ్వర్ నర్మెట్ట గ్రామంలోని అమ్మమ్మ గారి ఇంటి వద్ద ఉంటున్నాడు. చెల్లికి పెళ్లి సంబంధాలు చూస్తున్నారు. ఇంట్లో ఆర్థిక పరిస్థితి బాగాలేదు. పెళ్లి ఎలా జరుగుతుందోనని తరచూ బాధపడేవాడు. ఈ క్రమంలో 9న ఉదయం అమ్మమ్మ వాడే బీపీ మాత్రలను మింగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. గమనించిన కుటుంబసభ్యులు సిద్దిపేట జీజీహెచ్‌కు, అక్కడి నుంచి సికింద్రాబాద్‌లోని గాంధీ ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతిచెందినట్లు తెలిపారు పరమేశ్వర్ పెదనాన్న చంద్రయ్య ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

నాల్గవ తరగతి ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి

● సంగారెడ్డి జిల్లా ఉద్యోగ జేఏసీ చైర్మన్ జావిద్అలీ

సంగారెడ్డి అర్బన్, జూన్ 11 (ఆంధ్రజ్యోతి) : నాల్గవ తరగతి ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని సంగారెడ్డి జిల్లా ఉద్యోగ జేఏసీ చైర్మన్ జావిద్అలీ అన్నారు. బుధవారం సంగారెడ్డిలో నిర్వహించిన నాల్గవ తరగతి ఉద్యోగుల స్టాండింగ్ కౌన్సిల్ సమావేశంలో ఆయన మాట్లాడారు. నాల్గవ తరగతి ఉద్యోగులు ప్రభుత్వ యంత్రాంగానికి స్థంభం లాంటివారన్నారు. ఐక్యంగా ఉండి ఉద్యోగుల సమస్యలపై పోరాడాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర అధ్యక్షుడు దాస్యనాయక్ మాట్లాడుతూ నాల్గవ తరగతి ఉద్యోగులకు సంబంధించిన సమస్యలపై రాష్ట్ర స్థాయిలో నిరంతరం కృషి చేస్తున్నామన్నారు. జిల్లా అధ్యక్షుడు షరీఫ్, కార్యదర్శి నాగరాజు అధ్వర్యంలో జరిగిన సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఖాదర్, కోశాధికారి ధన్‌రాజ్, టీఎన్‌జీవో జిల్లా కార్యదర్శి రవి, అసోసియేట్ అధ్యక్షుడు కసిని శ్రీకాంత్, వెంకటరెడ్డి, కోశాధికారి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మూడో శనివారం బ్యాగ్‌లెస్ డే

ఆకట్టుకునేలా విద్యాశాఖ అకాడమిక్ క్యాలెండర్

- రోజూ ఐదు నిమిషాలు యోగా, ధ్యానం
- 30 నిమిషాలు పుస్తక పఠనం
- నేటి నుంచి బడులు ప్రారంభం
- నాణ్యమైన విద్యకు పకడ్బందీ ప్రణాళిక



కొండపాక, జూన్ 11 (ఆంధ్రజ్యోతి) : సుమారు 49 రోజుల సెలవుల అనంతరం పాఠశాలలు గురువారం ప్రారంభమవుతున్నాయి. ప్రభుత్వ పాఠశాలల్లో నమోదు శాతాన్ని పెంచడం కోసం వేసవి శిబిరాలు, బడిబాట తదితర కార్యక్రమాలు చేపట్టారు. ఈ సంవత్సరంలో నాణ్యమైన విద్య కోసం విద్యాశాఖ పకడ్బందీగా రూపొందించిన అకాడమిక్ క్యాలెండర్‌ను విడుదల చేసింది. ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులను తీర్చిదిద్దడం కోసం విద్యాబోధనతోపాటు కరికులం ఆక్టివిటీస్‌కు ప్రాధాన్యం ఇస్తూ క్యాలెండర్ పొందుపరిచారు. ఈ విద్యా సంవత్సరంలో 230 రోజుల పనిదినాలను నిర్ణయించింది. గతంలో ఎన్నడూ లేనివిధంగా సిలబస్‌ను పూర్తి చేయడానికి గడువు నిర్ణయించింది. 90 శాతం విద్యార్థులు హాజరయ్యేలా ఉపాధ్యాయులు చర్యలు తీసుకోవాలని సూచించింది. పాఠశాల ప్రారంభం నుంచి చివరి రోజు వరకు 90 శాతం హాజరయ్యేలా తగు చర్యలు తీసుకోవాలని సూచించింది.

ఏకాగ్రత పెంచేందుకే యోగా..

విద్యార్థుల్లో ఏకాగ్రతను పెంచడంతోపాటు విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను పెంపొందించేందుకు ప్రార్థనా సమయంలో ప్రతిరోజూ ఐదు నిమిషాలపాటు యోగా, ధ్యానం కార్యక్రమాలు నిర్వహించాలని క్యాలెండర్‌లో పేర్కొన్నారు. అలాగే ప్రతిరోజూ 30 నిమిషాలు పిల్లలను చదివించాలని సూచించారు. పిల్లలు చదవడంలో తడబాటు లేకుండా ఉండడం కోసం బావన, కథల పుస్తకాలు, దినపత్రికలు చదివించాలని అధికారులు భావిస్తున్నారు.

సిలబస్ పూర్తికి గడువు

గతంలో ఎన్నడూ లేనివిధంగా సిలబస్ పూర్తిచేసేందుకు గడువు విధించడం విశేషం. పదో తరగతి సిలబస్‌ను జనవరి 10లోగా పూర్తి చేయాలి. అలాగే 1వ నుంచి 9వ తరగతి వరకు ఫిబ్రవరి 28లోపు పూర్తి చేయాలి. గతంలో మాదిరిగానే ప్రాథమిక పాఠశాలలు ఉదయం 9 నుంచి 4 గంటల వరకు, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలు ఉదయం 9 నుంచి సాయంత్రం 4.45 గంటల వరకు నడుస్తాయి.

బడి అంటే భయం పోగొట్టేలా..

ప్రతి మూడో శనివారం నో బ్యాగ్ డే నిర్వహించాలని అధికారులు ఉత్తర్వులు ఇచ్చారు. ఆ రోజు విద్యార్థులకు ఆహ్లాదకరమైన విషయాలు అందిస్తారు. బడి అంటే భయం లేకుండా చేయడమే ఈ కార్యక్రమం ఉద్దేశం. ప్రైవేటు పాఠశాలల్లో లాగే ప్రభుత్వ పాఠశాలల్లో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించనున్నారు. గతేడాది మాదిరిగానే ఈసారి కూడా వచ్చే ఏప్రిల్ 23వ తేదీ చివరి పనిదినంగా నిర్ణయించింది.



చిన్నకోడూరు మండలం చంద్లాపూర్ శివారులోని వెటర్నరీ పాలిటెక్నిక్ కళాశాల

విద్యార్థులకు వరం.. పాలిటెక్నిక్ డిప్లొమా కోర్సు

- పాలిసెట్ ర్యాంకుల ద్వారా సీట్ల భర్తీ
- ఈనెల 24 వరకు దరఖాస్తు చేసుకునే అవకాశం

చిన్నకోడూరు, జూన్ 11 (ఆంధ్రజ్యోతి) : పదో తరగతి పూర్తయిన గ్రామీణ ప్రాంత విద్యార్థులకు వెటర్నరీ (పశుసంవర్థక) పాలిటెక్నిక్ డిప్లొమా కోర్సు వరంగా మారింది. రెండేళ్ల కోర్సు పూర్తిచేసిన వారికి ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థల్లో ఉపాధి, ఉద్యోగ అవకాశాలు ఉన్నాయి. పీవీ నరసింహారావు తెలంగాణ పశు వైద్య విశ్వవిద్యాలయంలో పరిధిలో రాష్ట్రంలో మూడు కళాశాలలు ఉన్నాయి. కరీంనగర్, మహబూబ్‌నగర్‌లో ఒక్కొక్కటి ఉండగా.. సిద్దిపేట జిల్లా చిన్నకోడూరు మండలం చంద్లాపూర్ గ్రామ శివారులో వెటర్నరీ పాలిటెక్నిక్ కళాశాల ఉంది.

కళాశాలలో సీట్ల వివరాలు...

ఈ కళాశాలలో 33 సీట్లు ఉన్నాయి. పాలిసెట్ (2025)లో వచ్చిన ర్యాంకుల ఆధారంగా సీట్లను కౌన్సిలింగ్ పద్ధతిలో కేటాయిస్తారు. ఈ కళాశాల గ్రామ శివారులో పచ్చని ఆహ్లాదకరమైన వాతావరణంలో ఉంటుంది. విద్యార్థులకు ప్రత్యేకమైన హాస్టల్ భవనాలు ఉన్నాయి.

దరఖాస్తు చేసుకొండిలా..

ఈ ఏడాదిగాను వెటర్నరీ డిప్లొమా కోర్సుకు సంబంధించి నోటిఫికేషన్ ఈనెల 3న విడుదలైంది. దరఖాస్తు చేసుకునే విద్యార్థులు తెలంగాణకు చెందిన వారై ఉండాలి. పదో తరగతి ఉత్తీర్ణులై, టీజీ పాలిసెట్ (2025) ఏం బీపీసీలో క్వాలిఫై అయి ర్యాంకు పొంది ఉండాలి. వెబ్‌సైట్ (హెచ్‌టీటీపీ://టీఎస్‌వీయూ.ఈడీయూ.ఇన్) నుంచి దరఖాస్తు ఫారాన్ని డౌన్‌లోడ్ చేసుకోవాలి. పూర్తి వివరాలు నింపి, ఫారంతో పాటు సంబంధిత ధ్రువపత్రాలు, రూ.900 (జనరల్ కేటగిరి, ఇతరులు) రూ.450 (ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగులు) అప్లికేషన్ ఫీజు ఎస్‌బీఐ కలెక్ట్ ద్వారా చెల్లించాలి. ఫీజు చెల్లించిన కాపీని దరఖాస్తు ఫారంతో జతచేసి ఈనెల 24 వరకు రిజిస్ట్రార్, పీవీ నరసింహారావు తెలంగాణ పశువైద్య విశ్వవిద్యాలయం, పరిపాలన కార్యాలయం, రాజేంద్రనగర్, హైదరాబాద్ 500030 పేరున రిజిస్టర్/స్పీడ్ పోస్టులో అందేటట్లు పంపించాలి.

విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి



ఈ కోర్సు పూర్తిచేసినవారికి ప్రభుత్వ పశుసంవర్థక శాఖలో ఉద్యోగి (వెటర్నరీ అసిస్టెంట్)గా, లేదా ప్రైవేట్ క్లినిక్‌లలో, కోళ్ల పరిశ్రమల హ్యాచరిస్‌లలో, బ్రీడర్ ప్రౌల్టీ ఫామ్‌లు, డైరీ, గొర్రెలు, మేకల ఫామ్‌లలో ఉపాధి, ఉద్యోగ అవకాశాలు లభిస్తాయి. అర్హులైన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి. మరిన్ని వివరాలకు నంబరు (9100956355)ను సంప్రదించవచ్చు.

- డాక్టర్ పరశురాములు, కళాశాల ప్రిన్సిపాల్

పౌష్టికాహారం..నాణ్యమైన విద్య



జగదేవ్‌పూర్ మండలం ఇటిక్యాలలో చిన్నారులతో ర్యాలీ నిర్వహిస్తున్న ఐసీడీఎస్ సిబ్బంది

- అంగన్‌వాడీ కేంద్రాల్లో పూర్వ ప్రాథమిక విద్య
- పిల్లల సంఖ్య పెరిగేలా కార్యక్రమాలు
- ఐసీడీఎస్ ఆధ్వర్యంలో 'అమ్మమాట-అంగన్‌వాడీ బాట'

జగదేవ్‌పూర్, జూన్ 11 (ఆంధ్రజ్యోతి) : మూడు నుంచి ఐదేళ్ల పిల్లలు ఎదిగేందుకు పౌష్టికాహారం, ఆటపాటలతో నాణ్యమైన విద్యనందించేందుకు ప్రభుత్వం ప్రణాళికలు రూపొందించింది. చిన్నారులకు అర్థమయ్యేలా పూర్వ ప్రాథమిక విద్యాబోధనను అంగన్‌వాడీ కేంద్రాల్లో అందిస్తున్నది. ఇందుకుగానూ జిల్లావ్యాప్తంగా 10 నుంచి 17 వరకు 'అమ్మమాట-అంగన్‌వాడీ బాట' అనే కార్యక్రమాన్ని ఐసీడీఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తోంది.

కొనసాగుతున్న 'అమ్మమాట-అంగన్‌వాడీ బాట'

ఐసీడీఎస్ ఆధ్వర్యంలో 'అమ్మమాట-అంగన్‌వాడీ బాట' కొనసాగుతోంది. అంగన్‌వాడీ కేంద్రాల అలంకరణ, తల్లిదండ్రులు పిల్లలతో సెల్ఫీ దిగడం, అంగన్‌వాడీ స్థాయిలో తల్లులు కమిటీలు, గ్రామైక్య సంఘాలు, మహిళా స్వయం సహాయక సంఘాలు, ప్రజాప్రతినిధులను ఆహ్వానించి అంగన్‌వాడీలో కల్పించే సౌకర్యాలు, విద్యాబోధన తదితర సౌకర్యాల గురించి ఇంటింటికి తిరిగి వివరిస్తున్నారు. పాఠశాల పూర్వ విద్య పూర్తిచేసిన పిల్లలకు ధ్రువీకరణ పత్రాలను అందజేయడం, ఐదేళ్ల పైబడిన పిల్లలను ప్రాథమిక పాఠశాలలో చేర్పించడం వంటివి చేపడుతున్నారు. ఆయా కార్యక్రమాల్లో తల్లిదండ్రులతో పాటు తాతలు, అమ్మమ్మలు, నాన్నమ్మలు, గ్రామస్థులు, మాజీ ప్రజాప్రతినిధులను భాగస్వాములను చేస్తున్నారు. 'అమ్మమాట-అంగన్‌వాడీ బాట'లో భాగంగా ఆరోగ్యంగా ఉన్న పిల్లల తల్లిదండ్రులకు అవార్డులు ఇవ్వడం, సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించాలని అధికారులు నిర్ణయించారు. దీనికి అనుగుణంగా అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు, సిబ్బంది గ్రామాల్లో ర్యాలీలు నిర్వహిస్తూ విస్తృత ప్రచారం చేస్తున్నారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో విద్యార్థుల నమోదు పెరిగేలా ఐసీడీఎస్ సిబ్బంది పనిచేస్తున్నారు. జిల్లాలో 1,150 అంగన్‌వాడీ కేంద్రాలు ఉండగా.. ప్రతి కేంద్రంలో 20 నుంచి 30 శాతం విద్యార్థుల సంఖ్య పెరిగేలా కృషి చేస్తున్నారు.

అంగన్‌వాడీ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి



అంగన్‌వాడీ కేంద్రాల్లో పూర్వ ప్రాథమిక విద్యాబోధన బాగా జరుగుతుంది. పిల్లలకు అర్థమయ్యే విధంగా ఫొటోలు, ఆటలతో విద్య నేర్పిస్తున్నారు. ఇప్పటికే గ్రామాల్లో చిన్నారుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించాం. చిన్నారులను అంగన్‌వాడీ కేంద్రాల్లో చేర్పించి.. ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలి.

- సరిత, ఐసీడీఎస్ సీడీపీవో

ట్రాక్టర్లను నడపలేం

5వ పేజీ తరువాయి

గ్రామాల్లోని అన్ని వాట్సాప్ గ్రూపుల్లో పోస్టు చేస్తున్న పరిస్థితి కనిపించింది.

ఈ పనులపై ప్రభావం

కార్యదర్శులు తీసుకున్న ఈ నిర్ణయంతో చాలా గ్రామాల్లో పనులపై ప్రభావం పడుతుంది. ట్రాక్టర్లను పక్కనబెట్టడంతో చెత్త సేకరణ పూర్తిగా నిలిచిపోనున్నది. అదే విధంగా తాగునీటి ట్యాంకరు నిర్వహణ కష్టమే అవుతుంది. ఇంటింటా తాగునీటిని సరఫరా చేసే మోటార్లకు మరమ్మతులు తలెత్తితే ఇబ్బందులు తప్పవు. పైపులైన్ లీకేజీలు కూడా పెద్ద సమస్యగానే మారుతాయి. ఇక వర్షాకాలం కావడంతో బ్లీచింగ్ పౌడర్ ఎప్పటికప్పుడు చల్లాల్సి ఉంటుంది. పౌడర్‌తోపాటు పారిశుధ్య సామగ్రిని కొనుగోలు చేయాలంటే నిధులు లేవు. ఈ సీజన్‌లో వీధి దీపాలు అత్యవసరం. స్ట్రీట్ లైట్లు వెలగకుంటే చిమ్మ చీకట్లలో ప్రజలు ఇబ్బందులు పడాల్సి వస్తుంది. వీధి దీపాల నిర్వహణ కూడా ఆర్థిక భారమే. ఇక గ్రామపంచాయతీ కార్యాలయ నిర్వహణ ఖర్చులూ ఉంటాయి.

రోగాల సీజన్‌లో చెత్తకంపు

నేటి నుంచి చెత్త సేకరణను నిలిపివేస్తామని పంచాయతీ కార్యదర్శులు ప్రకటించడంతో గ్రామాల్లో చెత్త కంపు తలెత్తనున్నది. ఏ రోజు చెత్త ఆ రోజు తొలగించకుంటే దోమలు ప్రబలి రోగాలు వ్యాపిస్తాయి. పైగా ఇది వర్షాకాలం కావడంతో వ్యాధుల ప్రభావం అధికంగా ఉంటుంది. చెత్త సేకరణపై కార్యదర్శులు తీసుకున్న కఠిన నిర్ణయంపై ఉన్నతాధికారులు ఎలాంటి ఆలోచన చేస్తారో వేచి చూడాలి. కాగా గ్రామాల్లో నెలకొన్న పరిస్థితులపై ఇటీవల 'ఆంధ్రజ్యోతి' పలు కథనాలను ప్రచురించింది. ట్రాక్టర్లలో డీజిల్ పోయించలేక పంచాయతీ కార్యదర్శులు పడుతున్న ఇబ్బందుల గురించి ముందుగానే హెచ్చరించడం జరిగింది. అదే విధంగా కార్యదర్శుల వద్ద డబ్బులు లేక ప్రజలే సొంతంగా ఖర్చు చేసుకుంటున్న పరిస్థితిని సైతం 'ఆంధ్రజ్యోతి'లో ప్రస్తావించాం. ఏదేమైనప్పటికీ తాజా పరిణామాలతో జిల్లా అధికార యంత్రాంగం తర్జనభర్జన పడుతోంది. కార్యదర్శుల చర్యలపై ఒక నిర్ణయానికి వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి.

సీఎం, మంత్రి చిత్రపటాలకు క్షీరాభిషేకం



ఎండోమెంట్ కమిషనర్ కార్యాలయం వద్ద సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి సురేఖకు క్షీరాభిషేకం చేస్తున్న అర్చకులు

వర్గల్, జూన్ 11 (ఆంధ్రజ్యోతి): ధూప దీప నైవేద్య అర్చకుల సంక్షేమనిధికి నిధులు పెంపొందిస్తూ, అర్చకులకు మేలు చేస్తున్న జీవోను అమలు చేసినందుకు సిద్దిపేట జిల్లా ధూప దీప నైవేద్య అర్చకులు సంఘం అధ్యక్షుడు నందబాలశర్మ, ప్రధాన కార్యదర్శి జంగం వీరభద్రయ్య ఆధ్వర్యంలో బుధవారం హైదరాబాద్ ఎండోమెంట్ కమిషనర్ కార్యాలయానికి జిల్లా నుంచి 50 మంది అర్చకులతో తరలివెళ్లారు. కమిషనర్ కార్యాలయం వద్ద అర్చక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వాసుదేవ్‌శర్మ నేతృత్వంలో సీఎం రేవంత్‌రెడ్డి, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు నందబాలశర్మ మాట్లాడుతూ అర్చకుల సంక్షేమానికి కృషిచేసిన సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి కొండా సురేఖకు కృతజ్ఞతలు తెలిపారు. అర్చకుల సంక్షేమానికి పాటు పడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం ముమ్ముందు ఎంతో అభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తూ హర్షం వ్యక్తం చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ధూప దీప నైవేద్య అర్చక సంఘం రాష్ట్ర కన్వీనర్ నందనం హరికిషన్ శర్మ, శ్రీరంగం గోపి కృష్ణమాచార్యులు, వివిధ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు.

ఖైదీలకు భరోసా కల్పించేలా జైళ్లశాఖ సంస్కరణలు

- ఉన్నతి కార్యక్రమాల ద్వారా ఖైదీల జీవితాల్లో వెలుగులు
- ఖైదీల్లో మార్పు కలిగించేలా మానసిక శిక్షణా కార్యక్రమాలు
- జైళ్లశాఖ డీజీ సౌమ్యమిశ్రా



కందిలోని సంగారెడ్డి సెంట్రల్ జైలు వద్ద జైళ్లశాఖ డీజీ సౌమ్యమిశ్రాకు గౌరవ వందనం చేస్తున్న జైలు సిబ్బంది

కంది, జూన్ 11 (ఆంధ్రజ్యోతి) : క్షణికావేశంలో చేసిన తప్పులకు కృంగిపోతున్న ఖైదీలకు జైళ్లశాఖ చేపడుతున్న పలు సంస్కరణలు వారు మళ్లీ సమాజంలో నిలదొక్కుకునేందుకు భరోసా కల్పిస్తున్నాయని రాష్ట్ర జైళ్ల, సంస్కరణల శాఖ డైరెక్టర్ జనరల్ డాక్టర్ సౌమ్యమిశ్రా అన్నారు. బుధవారం కందిలోని సంగారెడ్డి సెంట్రల్ జైలును, సంగారెడ్డిలోని పురాతన జైలును ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా సంగారెడ్డి కేంద్ర కారాగారంలో ఖైదీల వసతులు, వారికి అందించే ఆహార వివరాలను అడిగి తెలుసుకున్నారు. జైలులోపల ఫ్యాక్టరీలో నెలకొల్పబడుతున్న ఫర్నిచర్ పరిశ్రమ పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. జైలు ఫ్యాక్టరీలో వివిధ పనుల్లో శిక్షణ పొందుతున్న ఖైదీల గురించి, వారికి కోసం ఏర్పాటు చేసిన శిక్షణల గురించి తెలుసుకున్నారు. త్వరలో సెంట్రల్ జైలులో ఏర్పాటుకాబోతున్న డిఎడిక్షన్ సెంటర్ గురించి జైలు అధికారులకు పలు సూచనలు చేశారు. ఖైదీలకు కేటాయించిన లైబ్రరీని సందర్శించారు. అనంతరం డీజీ సౌమ్యమిశ్రా జైల్లో ఉన్న ఖైదీలతో ముఖాముఖిగా ముచ్చటించారు. ఖైదీల బాగోగుల గురించి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఐజీ ఎన్.మురళీబాబు, ఎస్పీ పరితోజ్ పంకజ్, కేంద్ర కారాగార పర్యవేక్షణ అధికారి సంతోష్‌కుమార్ రాయ్, డిప్యూటీ సూపరింటెండెంట్ దండా భరత్, ఇతర కారాగార అధికారులు, మినిస్టీరియల్ స్టాఫ్, కారాగార వైద్యాధికారులు పాల్గొన్నారు.

'ఇందిరమ్మ' లిస్ట్‌లో పేరు తొలగించారని..

- యువకుడి ఆత్మహత్యాయత్నం
- అప్పుచేసి గోడల వరకు ఇంటి నిర్మాణం
- ప్రొసీడింగ్స్‌లో పేరు లేకపోవడంతో ఘాతుకం



బాధితుడు అశోక్

రామాయంపేట, జూన్ 11 (ఆంధ్రజ్యోతి): ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారుల జాబితాలో పేరు తొలగించారని ఓ యువకుడు ఆత్మహత్యాయత్నం చేశాడు. గ్రామసభలో పేరొచ్చినా.. ప్రొసీడింగ్స్‌లో తొలగించడంతో ఈ ఘాతుకానికి పాల్పడ్డాడు. ఈ ఘటన మెదక్ జిల్లా రామాయంపేట మండల పరిధి కాట్రియాలలో మంగళవారం అర్ధరాత్రి జరిగింది. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన ఎరుకల అశోక్ ఇందిరమ్మ ఇంటి కోసం దరఖాస్తు చేసుకున్నాడు. గ్రామ సభలో అతని పేరును ప్రకటించారు. ఇక తనకు ఇందిరమ్మ ఇల్లు వస్తుందనే నమ్మకంతో అప్పులు చేసి ఇంటి నిర్మాణం ప్రారంభించాడు. ఇల్లు గోడల వరకు పూర్తయింది. అయితే, ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారుల ప్రొసీడింగ్స్‌లో అతని పేరు లేకపోవడంతో తీవ్ర మనస్థాపానికి గురయ్యాడు. ఇక జీవితంలో తన సొంతింటి కల నెరవేరదని భావించి, చేసిన అప్పు తీరే మార్గం కనిపించక ఆదివారం రాత్రి ఇంట్లో ఉన్న పత్తి మందు తాగాడు. గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే రామాయంపేట ఆస్పత్రికి, అక్కడి నుంచి మెదక్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం అశోక్ కోలుకుంటున్నాడు. అయితే, సర్వే చేసిన అధికారులు అశోక్‌కు ఇల్లు మంజూరు అయిందని చెప్పడం, చివరకు జాబితాలో పేరు లేకపోవడంతో మనస్థాపం చెందినట్లు అతని తల్లి పోచవ్వ ఆరోపించింది. అశోక్‌కు భార్య, ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారు.

బీఆర్ఎస్ అంటేనే బందిపోటు రాష్ట్ర సమితి

- కేసీఆర్ కుటుంబం పక్కా 420 ఫ్యామిలీ
- కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు సునీతారావు ధ్వజం

మెదక్, జూన్ 11 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ ప్రభుత్వం 420 హామీలిస్తోందని విమర్శిస్తున్న బీఆర్ఎస్ నేతలు అసలు తామున్న పార్టీ బందిపోటు రాష్ట్ర సమితి అని తెలుసుకోవాలని కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు సునీతారావు నిప్పులు చెరిగారు. బుధవారం మెదక్ పట్టణంలో నిర్వహించిన జైభీమ్, జై బాపూ, జై సంవిధాన్ కార్యక్రమంలో ఆమె ప్రసంగించారు. తెలంగాణ రాష్ట్రాన్ని అప్పులకుప్పగా మిగిల్చింది కేసీఆర్ అని విమర్శించారు. ప్రస్తుతం దాన్ని సరిచేసుకుంటూ, పేదలకు సంక్షేమ పథకాలు అందజేస్తున్న కృషి చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తున్నారని, అసలు కేసీఆర్ ఫ్యామిలీనే ఓ 420 కుటుంబమని ఘాటుగా విమర్శించారు. లిక్కర్ కేసులో జైలుకెళ్లింది కేసీర్ తనయ ఎమ్మెల్సీ కవిత కాదా అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ అంటేనే బందిపోటు రాష్ట్ర సమితిగా పేరొందిందని ఆరోపించారు. బీఆర్ఎస్ పాలనలో దోచుకున్న సొమ్మంతటినీ కక్కిస్తామని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం సామాజిక న్యాయం దిశగా పయనిస్తోందని, అందుకు నిదర్శనం మంత్రివర్గ కూర్పు, పీసీసీ పదవులూ తార్కాణం అని తెలిపారు. సీఎం రేవంత్ పథకాలతో ప్రజలంతా సంతోషంగా ఉన్నారన్నారు. మోదీ సర్కార్ కార్పొరేట్ సంస్థలకు తొత్తుగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. గ్యాస్, నిత్యావసర వస్తువుల ధరలు పెంచి పేదల నడ్డి విరుస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. రాజ్యాంగాన్ని మార్చే కుట్రకు పాల్పడుతున్న ప్రధాని మోదీ చర్యలను ప్రతిఘటిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు గంగుల అంజలియాదవ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోరికాల అనుసూర్య, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు భవానీ పాల్గొన్నారు.

సంపూర్ణ ఆరోగ్యం అందించడమే ధ్యేయం

- గ్రంథాలయ సంస్థ చైర్‌పర్సన్ సుహాసినిరెడ్డి



నర్సాపూర్ మండలం రెడ్డిపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో ఎగ్ బిర్యానీ కార్యక్రమాన్ని ప్రారంభించి పిల్లలతో పాటు భోజనం చేస్తున్న సుహాసినిరెడ్డి

నర్సాపూర్/శివ్వంపేట/తూప్రాన్/కొండాపూర్, జూన్ 11 (ఆంధ్రజ్యోతి) : అంగన్‌వాడీ పిల్లలకు కూడా సంపూర్ణ పౌషకహారం అందించడమే ప్రభుత్వ ధ్యేయమని గ్రంథాలయ సంస్థ చైర్‌పర్సన్ సుహాసినిరెడ్డి పేర్కొన్నారు. బుధవారం రాష్ట్రవ్యాప్తంగా ప్రతి బుధవారం అంగన్‌వాడీ కేంద్రాల్లో 'ఎగ్ బిర్యానీ' కార్యక్రమం ప్రారంభమైంది. ఈ సందర్భంగా మండలంలోని రెడ్డిపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో పిల్లలతో కలిసి ఆమె భోజనం చేశారు. సీడీపీవో హేమభార్గవి, ఎంపీడీవో మధులత, సూపర్‌వైజర్ సరళ పాల్గొన్నారు. శివ్వంపేట మండలం పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో ఎగ్ బిర్యానీ కార్యక్రమాన్ని సూపర్‌వైజర్లు వసుమతి, సంతోష ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో శివంపేట అంగన్‌వాడీ టీచర్ కృష్ణవేణి పిల్లలు, తల్లులు పాల్గొన్నారు. అలాగే తూప్రాన్ పట్టణంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ శివకుమారి ఆధ్వర్యంలో నిర్వహించిన 'అమ్మమాట-అంగన్‌వాడీ బాట' కార్యక్రమ ర్యాలీని మున్సిపల్ కమిషనర్ పాతూరి గణేష్‌రెడ్డి, ఎంఈవో డాక్టర్ పర్వతి సత్యనారాయణ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. కొండాపూర్ మండలంలోని అన్ని అంగన్‌వాడీ కేంద్రాల్లో 'అమ్మమాట-అంగన్‌వాడీ బాట' ప్రారంభించారు.

రేపటి నుంచి క్రికెట్ జిల్లా జట్టు ఎంపికలు

సంగారెడ్డి అర్బన్, జూన్ 11 (ఆంధ్రజ్యోతి) : హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మెదక్ క్రికెట్ అసోసియేషన్ నిర్వహణలో భాగంగా క్రికెట్ జిల్లా జట్టు ఎంపికలు నిర్వహించనున్నట్లు అసోసియేషన్ కార్యదర్శి రాజేందర్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 13న సంగారెడ్డి, మెదక్ జిల్లాల క్రీడాకారులు జట్టు ఎంపికలు సంగారెడ్డి ఎంఎస్ క్రికెట్ అకాడమీలో, 14 సిద్దిపేటలోని జయశంకర్ మినీ స్టేడియంలో సిద్దిపేట జిల్లా జట్టు ఎంపికలు ఉంటాయని పేర్కొన్నారు. 1.9.2006 తర్వాత జన్మించిన క్రీడాకారులు ఎంపికలకు అర్హులని పేర్కొన్నారు. ఆసక్తి కలిగినవారు ఆధార్‌కార్డు, జన్మదిన ధ్రువీకరణపత్రం, రెండు పాస్ ఫొటోలతో ఉదయం 10 గంటల వరకు ఆయా ప్రాంతాలకు చేరుకోవాలని ఆయన కోరారు.

న్యూస్ బాక్స్

కొలతల ప్రకారం పనులు చేయాలి

తూప్రాన్/చేగుంట, జూన్ 11 (ఆంధ్రజ్యోతి): నిర్దేశించిన కొలతల ప్రకారం పనులు చేపట్టాలని డీఆర్డీవో చెన్నమనేని శ్రీనివాస్‌రావు కూలీలకు సూచించారు. తూప్రాన్ మండలం ఇస్లాంపూర్ గ్రామంలో ఉపాధి హామీ పథకంలో నిర్వహిస్తున్న పెద్దచెరువు ఫీడర్ చానల్ పనులు, స్వచ్ఛ భారత్ నిధులతో రామప్పగుట్టపై నిర్మిస్తున్న కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్స్ పనులను పరిశీలించారు. రెండు నెలలుగా డబ్బులు రావడంలేదని కూలీలు డీఆర్డీవో శ్రీనివాస్‌రావు దృష్టికి తీసుకురాగా, ప్రభుత్వ నుంచి నిధులు మంజూరు చేయగానే మీ ఖాతాల్లోకి వస్తాయని తెలిపారు. అనంతరం చేగుంట ఐకేపీ కార్యాలయంలో బుధవారం సీఆర్పీల శిక్షణ కార్యక్రమానికి డీఆర్డీవో శ్రీనివాస్‌రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్థిక అభివృద్ధే లక్ష్యంగా ముందు సాగుతూ ప్రతీ మహిళా సంఘం ముందుండాలన్నారు. తీసుకున్న అప్పు బ్యాంకులో చెల్లించేవిధంగా సభ్యులందరూ కృషి చేస్తే సంఘం అభివృద్ధి సాధ్యమన్నారు.

ఇందిరమ్మ ఇంటికి భూమి పూజ

రాయికోడ్, జూన్ 11 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ధర్మాపూర్ గ్రామంలో బుధవారం ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి భూమి పూజ చేశారు. మంత్రి దామోదర్ రాజనర్సింహా ఆదేశాల మేరకు గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రవీణ్ పాటిల్, హౌసింగ్ ఏఈ సౌమ్య, గ్రామ కార్యదర్శి ఖదీర్, గోపి, కృష్ణ, హనుమంతు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు శాంతకుమార్, వెంకట్‌రెడ్డి, ఉస్మాన్, ఖాజామియా, మల్లేశ్, వాహెదలి, చాంద్ సాబ్, మహేష్, ప్రకాశ్, బసవరాజ్ పాల్గొన్నారు.

మైనార్టీ బాలుర పాఠశాల, కళాశాలలో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

నారాయణఖేడ్, జూన్ 11(ఆంధ్రజ్యోతి): ఖేడ్ పట్టణంలోని మైనార్టీ బాలుర గురుకుల పాఠశాల, కళాశాలలో ప్రవేశానికి అర్హులైన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ రాములు కోరారు. బుధవారం విలేకరులతో మాట్లాడుతూ 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి 5,6,7,8 తరగతుల్లో మైనార్టీల విభాగానికి సంబంధించి సీట్లు అందుబాటులో ఉన్నాయని, ఇంటర్ ప్రథమలో ఎంఈసీ, సీఈసీ గ్రూపులు ఉన్నాయన్నారు. అర్హులైన వారు ఆధార్ జిరాక్స్‌తో పాటు రెండు పాస్ పోర్ట్ సైజు ఫొటోలు, మొబైల్‌నెంబర్‌తో తమ కార్యాలయంలో నేరుగాగాని లేదా 9676656592, 7995057963 నెంబర్లలో సంప్రదించాలన్నారు.

విధులు బహిష్కరించిన కార్మికులు

హత్నూర, జూన్ 11 (ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని గుండ్లమాచునూర్ గ్రామ శివారులో గల ఎపిటోరియా యూనిట్-3 పరిశ్రమలో బుధవారం కార్మికులు విధులు బహిష్కరించి నిరసనకు దిగారు. ఎలక్ట్రీషియన్, ఫిట్టర్‌లను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. తమ న్యాయమైన డిమాండ్లను యాజమాన్యం వెంటనే పరిష్కరించాలని వారు కోరారు.

ఎన్‌హెచ్‌ఆర్సీ మండల చైర్మన్‌గా సంతోష్‌కుమార్

రాయికోడ్, జూన్ 11(ఆంధ్రజ్యోతి): రాయికోడ్ మండల నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిటీ చైర్మన్‌గా మహమ్మదాపూర్ గ్రామానికి చెందిన హెచ్.సంతోష్‌కుమార్ నియమితులయ్యారు. బుధవారం ఎన్‌హెచ్‌ఆర్‌సీ జిల్లా చైర్మన్ వినయ్‌పవర్ సంతోష్ కుమార్‌కు నియామక పత్రం అందజేశారు.

సోలార్ ప్లాంట్ స్థల పరిశీలన

నాగల్‌గిద్ద, జూన్ 11(ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని ఔదత్‌పూర్‌లో స్వయం సహాయక బృందాలచే ఏర్పాటు కానున్న సోలార్ ప్లాంట్ స్థలాన్ని ఖేడ్ ఆర్డీవో అశోక్ చక్రవర్తి, స్థానిక ఇంచార్జి తహసీల్దార్ శివక్రిష్ణతో కలిసి బుధవారం సర్వే నెంబర్ 9 లో నాలుగు ఎకరాల భూమిని పరిశీలించారు.



పొంచిఉన్న ప్రమాదం

అల్లాదుర్గం మండలంలో నిత్యం ఏదో ఒక చోట విద్యుత్ ప్రమాదాలు సంభవిస్తున్నా ట్రాన్స్‌కో అధికారులు మాత్రం నిమ్మకు నిరెత్తినట్టు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. పొంచి ఉన్న విద్యుత్ ప్రమాదాలను నివారించడంలో విఫలమవుతున్నారని పలువురు విమర్శిస్తున్నారు. పట్టణ శివారులోని కోమటి కుంట సమీపంలోని ఓ వ్యవసాయ భూమిలో ఇతర ప్రాంతాలకు విద్యుత్ సరఫరా చేసేందుకు హైటెన్షన్ విద్యుత్ తీగలతో కూడిన విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేశారు. ఇందులో ఒక హైటెన్షన్ విద్యుత్ స్తంభం కూలేందుకు సిద్ధంగా ఉందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. విద్యుత్ స్తంభం ఓ వైపు ఒరిగిపోయి కూలుతున్న సమయంలో చెట్టు కొమ్మలపై పడటంతో ఆ కొమ్మల ఆధారంతో ఆగి ఉన్నది. ఆ స్తంభం ఎప్పుడు కూలుతుందో, ఎలాంటి ప్రమాదం సంభవిస్తుందోనని ఈ ప్రాంత రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులకు ఈ సమస్యను విన్నవించినా తమ గోడు పట్టించుకోవడం లేదని ఆరోపిస్తున్నారు. వ్యవసాయ పనులు జోరందుకుంటే ఈ స్తంభాన్ని సరి చేసేందుకు ఇబ్బందులు తలెత్తుతాయని, అటు వైపు వీటిని సరిచేసే యంత్రాలను కూడా తీసుకుపోలేని పరిస్థితి నెలకొంటుందని రైతులు చెబుతున్నారు. సంబంధిత విద్యుత్ అధికారులు ఇకనైనా స్పందించి పొంచి ఉన్న ఈ ప్రమాదాన్ని నివారించేందుకు సత్వరమే చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

- అల్లాదుర్గం, జూన్ 11 (ఆంధ్రజ్యోతి)

ఆయిల్ పామ్ సాగుతో అధిక లాభాలు



శివ్వంపేట: సీతారాం తండాలో ఆయిల్ పామ్ మొక్కను నాటి నీరు పోస్తున్న కలెక్టర్ రాహుల్‌రాజ్

శివ్వంపేట, జూన్ 11 (ఆంధ్రజ్యోతి): ఆయిల్ పామ్ సాగుతో అధిక లాభాలు పొందవచ్చని మెదక్ కలెక్టర్ రాహుల్‌రాజ్ పేర్కొన్నారు. మండల పరిధిలోని రత్నాపూర్ రెవెన్యూ సీతారాం తండాలో బుధవారం జిల్లా వ్యవసాయశాఖ, ఉద్యానవన శాఖ, పట్టు పరిశ్రమ శాఖ ఆధ్వర్యంలో రైతు బానోత్ సోనీ రవినాయక్ సాగు చేస్తున్న మేఘ ఆయిల్ పామ్ ప్లాంటేషన్‌ను కలెక్టర్ మొక్క నాటి, నీరు పోసి సాగును ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాహుల్‌రాజ్ మాట్లాడుతూ.. జిల్లాలో 2,500 ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు చేయాలన్నదే ముఖ్య ఉద్దేశమని తెలిపారు. జిల్లాలో అన్ని క్లస్టర్లకు 20 నుంచి 30 ఎకరాల ఆయిల్ పాం సాగు టార్గెట్ ఇచ్చినట్టు కలెక్టర్ వివరించారు. ఆయిల్ పామ్ సాగుతో కోతుల పందుల బేరద తప్పుతుందని, అదేవిధంగా ప్రభుత్వం ఇస్తున్న సబ్సిడీని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రైతులు పంట మార్పిడితో భూమి సారాన్ని పెంచుకుంటూ తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆదాయం పొందేలా కృషి చేయాలని తెలిపారు. కార్యక్రమంలో ఆర్డీవో మహిపాల్, జిల్లా వ్యవసాయ అధికారి విన్సెంట్ వినయ్, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి ప్రతాప్ సింగ్, ఏడీఏ సంధ్యారాణి, ఎంపీడీవో నాగేశ్వర్, డివిజన్ హార్టికల్చర్ అధికారి సంతోష్, స్థానిక అధికారులు, రైతులు పాల్గొన్నారు.

●**నర్సాపూర్/శివ్వంపేట్:** రైతుల భూ సమస్యలు పరిష్కరించడానికే రాష్ట్రప్రభుత్వం భూ భారతి పథకం తెచ్చిందని, దీనిని సద్వినియోగం చేసుకోవాలని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ పేర్కొన్నారు. బుధవారం నర్సాపూర్ మండలం చిప్పల్‌తుర్తి, శివ్వంపేట మండలంలోని రత్నాపూర్ గ్రామాల్లో నిర్వహించిన భూ భారతి సదస్సులో ఆయన పాల్గొని రైతుల సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ మెదక్ జిల్లాలో ఇప్పటి వరకు 187 గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించి10,933 దరఖాస్తులు స్వీకరించామన్నారు.

భూ భారతి సదస్సులు సద్వినియోగం



హవేళిఘణపూర్: నాగాపూర్‌లో దరఖాస్తుదారుతో మాట్లాడుతున్న మెదక్ అదనపు కలెక్టర్ నగేష్

హవేళిఘణపూర్/చిన్నశంకరంపేట/తూప్రాన్, జూన్ 11 (ఆంధ్రజ్యోతి): భూ భారతి సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని మెదక్ జిల్లా అడిషనల్ కలెక్టర్ నగేష్ పేర్కొన్నారు. హవేళిఘణపూర్ మండలంలోని నాగాపూర్ గ్రామంలో జరుగుతున్న భూ భారతి సదస్సును మెదక్ జిల్లా అదనపు కలెక్టర్ బుధవారం పరిశీలించారు. పీవోటీ, సాదాబైనామా, ఇతర దరఖాస్తులు ఎన్ని వచ్చాయని తహసీల్దార్ సింధురేణుకను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట గిర్దావార్ ఆబెద్, సిబ్బంది ఉన్నారు. చిన్నశంకరంపేట మండలంలోని చందంపేటలో నిర్వహించిన భూభారతి సదస్సును తహసీల్దార్ మన్నన్ పరిశీలించారు. రైతుల నుంచి దరఖాస్తుల స్వీకరణ తీరును పరిశీలించిన అధికారులకు తగిన సూచనలు చేశారు. తూప్రాన్ రెవెన్యూ డివిజన్ పరిధిలోని బుధవారం నాటికి 62 గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించగా 3,441 దరఖాస్తులు వచ్చినట్లు తూప్రాన్ ఆర్డీవో జయచంద్రారెడ్డి తెలిపారు. తూప్రాన్ డివిజన్ పరిధిలోని నాగులపల్లి, అచ్చంపేట గ్రామాల్లో జరుగుతున్న రెవెన్యూ సదస్సులను బుధవారం ఆయన సందర్శించారు.

సంగారెడ్డి జిల్లాలో..

రామచంద్రాపురం టౌన్/గుమ్మడిదల: పటాన్‌చెరు మండల గ్రామాలతో పాటు తెల్లాపూర్, ఇస్నాపూర్ మున్సిపల్ పరిధి గ్రామాల్లో జరుగుతున్న భూభారతి సదస్సులను తహసీల్దార్ రంగారావు పరిశీలించారు. అదేవిధంగా గుమ్మడిదల మండల పరిధిలోని అన్నారం గ్రామంలో తహసీల్దార్ పరమేశం ఆధ్వర్యంలో రెవెన్యూ సదస్సులను ప్రారంభించారు. ఈ సందర్భంగా పటాన్‌చెరు డివిజన్ ఆత్మ కమిటీ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ భూభారతి పథకం ద్వారా రైతులందరూ భూ సమస్యలను పరిష్కరించుకోవాలని కోరారు.

గ్రామాల్లో 'అమ్మమాట.. అంగన్‌వాడీ బాట'

నారాయణఖేడ్/మనూరు/కోహీర్/చిన్నశంకరంపేట/పెద్దశంకరంపేట, జూన్ 11 (ఆంధ్రజ్యోతి): సంగారెడ్డి, మెదక్ జిల్లాల్లోని పలు మండలాల్లో బుధవారం అమ్మమాట అంగన్‌వాడీ బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. నారాయణఖేడ్ మండల పరిధిలోని అనంత్‌సాగర్‌లో బుధవారం సీడీపీవో సుజాత ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సీడీపీవో సుజాత అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా చిన్నారులు, బాలింతలు, గర్భిణులకు అందిస్తున్న సదుపాయాలను వివరించారు. అంతకుముందు అంత్వార్‌లోను అమ్మమాట అంగన్‌వాడీ బాట కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారుల బరువును పరీక్షించి పలుసూచనలు చేశారు. మనూరు మండల పరిధిలోని తిమ్మాపూర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు సత్య, విజయ్‌కుమార్, సబిత, తదితరులు పాల్గొన్నారు. కోహీర్‌లో అంగన్‌వాడీ టీచర్లు నిర్వహించిన అమ్మ మాట-అంగన్‌వాడీ బాట కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ తులసి పాల్గొని మాట్లాడారు. ఇంటింటికి తిరిగి రెండేళ్ల వయస్సు దాటిన పిల్లల గుర్తించి అంగన్‌వాడీలో చేర్పించాలని అంగన్‌వాడిలో టీచర్లకు సూచించారు. మెదక్ జిల్లా చిన్నశంకరంపేటలో బుధవారం అంగన్‌వాడీ కార్యకర్తలు ర్యాలీగా వెళ్లి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. పెద్దశంకరంపేటలో పూసలగల్లీలో అంగన్‌వాడీ టీచర్లు, చిన్నారులతో ర్యాలీ నిర్వహించారు. చిన్నారులను అంగన్‌వాడీ కేంద్రాల్లో చేర్పించాలని అవగాహన కల్పించారు.

సేంద్రియ వ్యవసాయం చేయాలి



జహీరాబాద్: కొత్తూర్(బి)లో మాట్లాడుతున్న శాస్త్రవేత్త థబసన్‌పాతిమ తదితరులు

జహీరాబాద్/నారాయణఖేడ్/గుమ్మడిదల/హవేళిఘణపూర్, జూన్ 11(ఆంధ్రజ్యోతి): ఖరీఫ్ సాగుకు సన్నద్ధమవుతున్న వేళ వ్యవసాయ అధికారులు, శాస్త్రవేత్తలతో కలిసి రైతులకు అవగాహన కార్యక్రమాలను ముమ్మరంగా చేశారు. వికసిత్ కృషి సంకల్ప్ అభియాన్ పేరిట బుధవారం పలు మండలాల్లో పంటల సాగు విధానాలు, ప్రభుత్వాల నుంచి అందే సబ్సిడీలు, ప్రోత్సాహం తదితర అంశాలపై వివరించారు. జహీరాబాద్ మండలంలోని కొత్తూర్(బి), తూంకుంట, తదితర గ్రామాల్లో వికసిత్ కృషి సంకల్ప్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో థబసన్ పాతిమ, డా.హరి, డీడీఎస్-కేవీకే శాస్త్రవేత్తలు హేమలత, కైలాష్ తదితరులు మాట్లాడుతూ.. రైతులు సేంద్రియ పద్ధతుల్లోనే వ్యవసాయం చేయాలని సూచించారు. రైతులు ఏటా పొలాల్లో విధిగా భూసారపరీక్షలు చేయించుకోవాలని సూచించారు. నారాయణఖేడ్ మండలం వెంకటాపూర్ కిషన్ నాయక్ తండాలో వికసిత్ కృషి సంకల్ప్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా రైతులకు చిరు ధాన్యాల ఉత్పత్తి గురించి అవగాహన కల్పించారు. చిరు ధాన్యాల ఉత్పత్తిపై రైతులు దృష్టి సారించాలని చిరు ధాన్యాల పరిశోధన కేంద్రం సీనియర్ సైంటిస్టు డాక్టర్ అరుణ, ఖేడ్ ఏడీఏ నూతన్‌కుమార్‌లు కోరారు. ఉద్యాన పంటల శాస్త్రవేత్త శైలజ మాట్లాడుతూ కూరగాయల సాగు వల్ల అధిక లాభాలు ఉంటాయన్నారు. గుమ్మడిదలలో ఉద్యానవనశాఖ ఆధ్వర్యంలో క్లస్టర్ లెవెల్ వ్యవసాయసాగు పద్ధతిలో కూరగాయల సాగుపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమం లో జిల్లా ఉద్యానశాఖ అధికారి సోమేశ్వర రావు, డాక్టర్ చంద్ర మౌళి సైంటిస్ట్ రాజేంద్రనగర్, బి సురేష్ సైంటిస్ట్ రాజేంద్రనగర్, ఉద్యానశాఖ అధికారి జి. అనూష రెడ్డి, స్థానిక అధికారులు, నాయకులు, రైతులు పాల్గొన్నారు. మెదక్ జిల్లా హవేళిఘణపూర్‌మండలంలోని సుల్తాన్‌పూర్ గ్రామంలో కృషి విజ్ఞాన కేంద్రం తునికి, శాస్త్రవేత్తలు చిన్న బాబునాయక్, శ్రీకాంత్, వికసిత్‌కృషి సంకల్ప్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా రైతులకు పంటల సాగుపై అవగాహన కల్పించారు.

విద్యుత్ అధికారుల నిర్వాకంతో రోడ్డున పడిన కుటుంబం



చికిత్స పొందుతున్న ప్రకాశ్‌ను పరామర్శిస్తున్న నాయకులు

కంది, జూన్ 11 (ఆంధ్రజ్యోతి): విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యం ఓ పంచాయతీ కార్మికుడి కుటుంబాన్ని రోడ్డున పడేసింది. విద్యుత్‌శాఖకు చెందిన లైన్‌మన్ చేయాల్సిన పనిని ఓ చిరుద్యోగితో చేయించి అతడి ప్రాణాలతో చెలగాటమాడారు. కంది గ్రామ పంచాయతీలో ఎలక్ట్రిషన్‌గా పనిచేస్తున్న నీరడి ప్రకాష్‌కు గత నెల 24న విద్యుత్‌శాఖ లైన్‌మెన్‌లు అరకొర డబ్బు ఆశ చూపి స్తంభం ఎక్కించారు. ప్రమాదవశాత్తు కరెంట్ స్తంభంపై నుంచి కింద పడిన ప్రకాష్‌కు మెడ కింద, వెన్నుముకకు తీవ్రగాయాలయ్యాయి. ఆదుకుంటామని చెప్పిన విద్యుత్‌శాఖ అధికారులు కనీసం ఫోన్లు కూడా ఎత్తకుండా తప్పించుకున్నారు. చేసేదేంలేక ఆ కార్మికుడి కుటుంబం రూ.10 లక్షలు అప్పు చేసి వెన్నెముకకు శస్త్రచికిత్స చేయించారు. ఇప్పుడు నరాలు దెబ్బతిని ఒక చెయ్యి, కాలు కూడా పనిచేయడంలేదని అతని భార్య పిల్లలు రోదిస్తున్నారు. ప్రతీ రోజూ ఫిజియోథెరపీ చేయించాల్సి పరిస్థితి ఉందని, తమను దాతలు ఆదుకోవాలని వేడుకుంటున్నారు. ప్రస్తుతం దీనస్థితిలో సంగారెడ్డిలోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో మంచానికే పరిమతమయ్యాడు. కాగా పంచాయతీ కార్మికుడు ప్రకాశ్‌ను రాష్ట్ర అంబేద్కర్ సేవా సమితి అధ్యక్షుడు కొండాపురం జగన్ బుధవారం నాడు పరామర్శించారు. అతడి భార్య, పిల్లలు, కుటుబసభ్యులకు న్యాయం చేస్తామని భరోసా కల్పించారు. ప్రకాష్ కుటుంబాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. లేదా కార్యాలయ ముందు ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు.

ఈదురు గాలులకు ఎగిరిన పైకప్పు రేకులు

నారాయణఖేడ్, జూన్ 11(ఆంధ్రజ్యోతి): నారాయణఖేడ్ ప్రాంతంలో మంగళవారం అర్ధరాత్రి నుంచి బుధవారం తెల్లవారుజాము వరకు భారీగా ఈదురుగాలులతో కూడి వర్షం కురిసింది. ఈదురు గాలుల వల్ల మండల పరిధిలోని వెంకటాపూర్‌కు చెందిన సాయిలు ఇంటి పైకప్పు రేకులు ఎగిరిపోవడంతో వారి కుటుంబ సభ్యులు నిరాశ్రయులయ్యారు. వర్షపు నీటికి ఇంట్లోని సామగ్రి తడిసి ముద్దయ్యింది. బుధవారం సిర్గాపూర్‌లో 26.8 మి.మీలు, కల్హేర్, నిజాంపేటలలో 14.6మి.మీలు, మనూరు, కంగ్టిలలో 9 మి.మీలు, నాగల్‌గద్దలో 12 మి.మీలు, నారాయణఖేడ్‌లో 10 మి.మీల వర్షపాతం నమోదైంది.

మంజీరా ఒడ్డున అక్రమాల జాతర

(5వ పేజీ తరువాయి)

అక్రమార్కులపై ఎందుకు కొరడా ఝుళిపించడం లేదనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఏడుపాయల దేవస్థానం వద్ద బఫర్ జోన్ నిర్మాణాలపై జిల్లా కలెక్టర్ దృష్టికి వెళ్ళినా అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తుండడం పలు ఆరోపణలకు తావిస్తోంది. బఫర్ జోన్ నిర్మాణాలు అక్రమమని అన్ని శాఖల అధికారులు నిర్ధారణ చేయడమే కాకుండా, అనుమతులు జారీ చేసిన పంచాయతీ, రెవెన్యూ అధికారులకు నోటీసులు సైతం జారీ చేశారు. అయినా ఇప్పటివరకు సంబంధిత అధికారులు చర్యలు తీసుకోకపోవడం వెనుక ఆంతర్యం ఏమిటోనని ప్రజలు గుసగుసలాడుకుంటున్నారు. కొన్ని శాఖల అధికారులు అక్రమార్కులకు పరోక్షంగా, ప్రత్యక్షంగా సహకరిస్తున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి.

అధికారుల అండదండలు

తప్పుడు ధ్రువపత్రాలను కబ్జాదారులకు ఇచ్చిన పలు శాఖల అధికారులకు ఉన్నతాధికారులు నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకున్నారు. వాణిజ్య నిర్మాణాలు చేపట్టిన 9 మందికి నోటీసులు జారీచేసి నెలలు గడుస్తున్నాయి. బఫర్ జోన్ పరిధిలో ఉన్న భూములకు నాలా, విద్యుత్, గృహ నిర్మాణాలకు అనుమతులు ఇవ్వడం నేరమని తెలిసినా అధికారులు అనుమతులు ఇచ్చారంటే, ఇందులో ఏ మేరకు చేతులు తడిచాయో ఇట్టే అర్థమవుతుంది.

నదీ జలాల్లోకి మురుగు

మంజీరా పాయల్లో భక్తులు పుణ్య స్నానాలు చేసి ఏడుపాయల వనదుర్గామాతను దర్శించుకోవడం భక్తుల ఆనవాయితీ. అలాంటి పవిత్ర జలాలు ఇప్పుడు కలుషిత జలాలుగా మారాయి. కబ్జాదారులు అక్రమ నిర్మాణాలను చేపట్టి, వాటిని ఏడాది పొడవునా కిరాయిలకు ఇస్తుండటంతో అందులో నుంచి వచ్చే మురుగు మంజీరా పాయల్లోకి చేరుతున్నది. ఏడుపాయలకు వచ్చే భక్తులు మురికి నీటిలో పుణ్య స్నానాలు చేయాల్సిన దుస్థితి నెలకొంది, ఫలితంగా భక్తులు రోగాల బారిన పడుతున్నారు.

చదువులమ్మ ఒడి.. బడి

(5వపేజీ తరువాయి)

10-కే రిలే వాక్ ఉత్సాహంగా కొనసాగింది. మంజీజిపల్లి పాఠశాల వద్ద కలెక్టర్ రాహుల్‌రాజ్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ బడుల్లో చేరి బంగారు భవితకు బాటలు వేసుకోవాలని పిలుపునిచ్చారు. అవుసులపల్లి వరకు నిర్వహించిన ర్యాలీలో అదనపు కలెక్టర్ నగేష్, అదనపు ఎస్పీ మహేందర్, ఆర్డీవో రమాదేవి, డీఈవో రాధాకిషన్, జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి, యువజన క్రీడల అధికారి నాగరాజు, అకడమిక్ మానిటరింగ్ అధికారి సుదర్శన్‌మూర్తి, అధికారులు, ఉపాధ్యాయులు, పట్టణ యువకులు, పోలీసు యంత్రాంగం పాల్గొన్నారు.

ప్రభుత్వ భూమిని చదును చేస్తున్నా పట్టించుకోరా?



ఆందోళనకు దిగిన వెల్మకన్నె గ్రామస్థులకు నచ్చజెబుతున్న పోలీసులు

కౌడిపల్లి, జూన్ (ఆంధ్రజ్యోతి) 11: ప్రభుత్వ భూమిని ఎక్స్‌కవేటర్‌తో చదును చేస్తున్నా అటవీ, రెవెన్యూ అధికారులు పట్టించుకోవడం లేదని మండలంలోని వెల్మకన్నె గ్రామస్థులు బుధవారం ఆందోళనకు దిగారు. వెల్మకన్నె గ్రామానికి చెందిన ఖాజిపేట రాజేందర్ మాట్లాడుతూ మండల పరిధిలోని వెల్మకన్నె శివారులోని 447లో కౌడిపల్లి గ్రామానికి చెందిన ఓ రైతు గతంలో 30 గుంట భూమిని లావణి పట్టాను కొనుగోలు చేశాడని తెలిపారు. ఇదే క్రమంలో 3 ఎకరాల 20 గుంటల భూమి అధికారుల నిర్లక్ష్యంతో ప్రభుత్వ రికార్డులోకి వచ్చినట్టు తెలిపారు. ఎక్స్‌కవేటర్‌తో సదరు భూమిని సాగుకోసం చదును చేసేందుకు వెళ్తున్న క్రమంలో అడ్డుకోబోయిన గ్రామస్థుల పైకి డ్రైవర్ ఎక్స్‌కవేటర్‌ను తీసుకువచ్చి హత్యాయత్నం చేశాడని వెల్మకన్నె గ్రామస్థులు ఆరోపించారు. హత్యాయత్నం చేసినవారిపై తగిన చర్యలు తీసుకొని ప్రభుత్వ భూమిని కాపాడలని గ్రామస్థులు డిమాండ్ చేశారు. సదరు రైతు మోతీలాల్ గౌడ్ మాట్లడుతూ తనకు గతంలోనే అస్సైన్డ్ పట్టా సర్టిఫికెట్ వచ్చిందన్నారు. ఎక్స్‌కవేటర్ వద్ద ఆందోళనకు గ్రామస్తులు ఆందోళనకు దిగడంతో పోలీసులు వారికి నచ్చజెప్పి ఎక్స్‌కవేటర్‌ను పోలీస్‌స్టేషన్‌లో ఉంచారు.

ఇంటి నిర్మాణంపై విచారణ

సంగారెడ్డి రూరల్, జూన్ 11 (ఆంధ్రజ్యోతి): సంగారెడ్డి మండలం తాళ్లపల్లి గ్రామంలోని పాఠశాలకు అనుకుని ఉన్న తమ స్థలంలో అదే గ్రామానికి చెందిన గంగని లక్ష్మి ఆక్రమించుకుని ఇంటిని నిర్మిస్తున్నారని తాళ్లపల్లి గ్రామానికి చెందిన పట్లోళ్ల శివకుమార్, పట్లోళ్ల ఉజ్వల గత సోమవారం ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. దీంతో డీపీవో సాయిబాబ ఆదేశాల మేరకు ఎంపీవో సువర్ణ ఇరువురిని పిలిచి గ్రామ మాజీ సర్పంచ్ ఎంకని ప్రవీణ్‌కుమార్ గ్రామ పెద్దల సమక్షంలో బుధవారం విచారణ జరిపారు. ఇరువురి దస్తావేజులను పరిశీలించి నివేదికను ఉన్నతాధికారులకు సమర్పిస్తామన్నారు. వారు పూర్తిస్థాయిలో విచారణ జరిపి నిర్ణయం తీసుకుంటారన్నారు.

మోదీ పాలనలో అద్భుత ప్రగతి



బీజేపీ జిల్లా కార్యాలయంలో మాట్లాడుతున్న పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

సంగారెడ్డి అర్బన్, జూన్ 11(ఆంధ్రజ్యోతి): ప్రధాన మంత్రి మోదీ పాలనలో దేశం అద్భుతమైన ప్రగతి సాధించిందని బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు అన్నారు. సంగారెడ్డి చౌరస్తాలోని బీజేపీ జిల్లా కార్యాలయంలో ఎమ్మెల్సీ అంజిరెడ్డితో కలిసి బుధవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రానికి 11 ఏళ్ల మోదీ పాలనలో సాధించిన విజయాలు, అభివృద్ధిని వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తొలిసారిగా తెలంగాణకు పసుపు బోర్డు కేటాయించిన ఘనత మోదీకే దక్కుతుందన్నారు. రైల్వే లైన్ల విస్తరణ, జాతీయ రహదారుల అభివృద్ధి, ఆరోగ్య పరిరక్షణ సేవలు, అమృత్ మిషన్ కింద చేపట్టిన ప్రాజెక్టులను వివరించారు. ఎమ్మెల్సీ అంజిరెడ్డి మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం ఆధ్వర్యంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాల ప్రగతిని వివరించారు. సమావేశంలో పార్టీ జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రతాప్‌రెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, ఉపాధ్యక్షులు రాములు, వెంకటనర్సింహారెడ్డి, హైదరాబాద్ మాజీ మేయర్ బండ కార్తీకరెడ్డి, రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్లతో పేదల సొంతింటి కల సాకారం



చాంద్‌ఖాన్‌పల్లిలో ఇందిరమ్మ ఇంటి పనులను ప్రారంభిస్తున్న ఎంపీ, ఎమ్మెల్యే

నారాయణఖేడ్, జూన్ 11(ఆంధ్రజ్యోతి): పేదల సొంతింటి కలను సాకారం చేయడం కోసమే తమ ప్రభుత్వం ఇందిరమ్మ గృహాలను నిర్మించి ఇస్తుందని జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కార్, ఎమ్మెల్యే సంజీవ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలోని వెంకటాపూర్, మున్సిపాలిటీ పరిధిలోని చాంద్‌ఖాన్‌పల్లి, శాస్త్రీనగర్, నెహ్రూనగర్‌లలో ఇందిరమ్మ గృహాల పనులను ప్రారంభించారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ ఆనంద్ స్వరూప్ షెట్కార్, మాజీ వైస్ చైర్మన్ దారం శంకర్, మాజీ ఎంపీటీసీలు పండరిరెడ్డి, జ్ఞానేశ్వర్, దత్తుగౌడ్, మాజీ ఏఎంసీ వైస్ చైర్మన్ ముంతాజ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు తాహేర్, సేవాలాల్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రమేష్ చౌహాన్, నాయకులు తదితరులు ఉన్నారు.

మధ్యాహ్న భోజనం బిల్లులు చెల్లించాలి

చేగుంట, జూన్ 11 (ఆంధ్రజ్యోతి): పెండింగ్‌లో ఉన్న మధ్యాహ్న భోజన బిల్లులు ప్రభుత్వం వెంటనే చెల్లించాలని సీఐటీయూ ఆధ్వర్యంలో చేగుంట మండల వనరుల కేంద్రం వద్ద మండలంలోని మధ్యాహ్న భోజన నిర్వాహకులు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్షురాలు బాలమని మాట్లాడుతూ పాఠశాలలో పున: ప్రారంభమవుతున్న నేపథ్యంలో మధ్యాహ్న భోజన పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అప్పులుచేసి విద్యార్థులకు సకాలంలో నాణ్యమైన భోజనం అందించిన ప్రభుత్వం వారికి బిల్లులు చెల్లించకపోవడం బాధాకరమన్నారు. ఇప్పటివరకు పెండింగ్‌లో ఉన్న బిల్లులు చెల్లించాలని లేదా సీఐటీయూ ఆధ్వర్యంలో ఆందోళన చేపడుతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

వెల్దుర్తిలో మార్వాడీలకు వ్యతిరేకంగా దుకాణాల బంద్

వెల్దుర్తి, జూన్ 11(ఆంధ్రజ్యోతి): వెల్దుర్తి పట్టణంలో కొత్తగా మార్వాడీలు వ్యాపార దుకాణాలు ప్రారంభించవద్దంటూ చేపట్టి స్థానిక వ్యాపారుల నిరసనలు కొనసాగుతున్నాయి. బుధవారం వెల్దుర్తి వ్యాపారులు దుకాణాలను ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు స్వచ్ఛందగా మూసివేశారు. వెల్దుర్తి బస్టాండ్ చౌరస్తా నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు ర్యాలీగా వెళ్లి రోడ్డుపై బైఠాయించి మార్వాడీలు వద్దు.. స్థానికులే ముద్దు అంటూ నినాదాలు అంటూ నిరసన వ్యక్తం చేశారు.

ఏడాదిన్నర గడిచినా విడుదల కాని నిధులు

చేగుంట, జోన్ 11 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి 18 నెలలు కావస్తున్నా గ్రామ పంచాయతీలకు నిధులు విడుదల చేయకపోవడం ప్రభుత్వ వైఫల్యమేనని మండల బీజేపీ అధ్యక్షుడు ఎల్లారెడ్డి పేర్కొన్నారు. నిధులు విడుదల కాకపోవడం పంచాయతీ కార్యదర్శులకు శాపంగా మారిందని ఆవేదన వ్యక్తం చేవారు. చేగుంట మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో బుధవారం ఆయన మాట్లాడుతూ గ్రామాల్లోని పారిశుద్ధ పనులు ఇతర కార్యక్రమాల్లో కార్యదర్శులు అప్పులు చేస్తు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారు. ఊరురా సోనియాగాంధీ విగ్రహాలు పెడతానన్న సీఎం కు పంచాయతీలకు నిధులు ఇయ్యాలనే సోయి లేక పోవడం బాధాకరమన్నారు. ఇప్పటికైనా పంచాయతీలకు నిధులు విడుదల చేయకపోతే బీజేపీ తరఫున ఆందోళనలు చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. సమావేశంలో మండల పార్టీ అధ్యక్షుడు దొంతిరెడ్డి ఎల్లారెడ్డి కుమ్మరి నర్సింలు, జూకంటి శోభన్ ,బక్క సాయి బాబా, వేణుగౌడ్, భూపాల్ రెడ్డి, యాదగిరి, పాల్గొన్నారు.

ఎస్ఐని సన్మానించిన బంజారసంఘం నాయకులు



ఎస్ఐని సన్మానిస్తున్న బంజార నాయకులు

జహీరాబాద్, జూన్ 11(ఆంధ్రజ్యోతి): జహీరాబాద్ పట్టణ ఎస్ఐగా ఇటీవల పదవీబాధ్యతలను చేపట్టిన వినయ్‌కుమార్‌ను ఆల్‌ఇండియా బంజారా సేవాసంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ ఆధ్వర్యంలో బుధవారం పోలీస్‌స్టేషన్‌లో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు వాసునాయక్, గిరిజన సంక్షేమసంఘం నియోజకవర్గం అధ్యక్షుడు రఘునాథ్‌రాథోడ్, బంజారా సంఘం నాయకులు రాంచందర్(ఆర్మీ), తదితరులు పాల్గొన్నారు.